# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం..!

**మల్దకల్,మార్చి 14 ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్‌లో నేటినుండి జరగబోయే ఇంటర్ పరీక్షల్లో భాగంగా నేటినుండి ఈనెల 28వరకు మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం ఎల్లుండి అనగా మార్చి 16 నుండి మార్చి 29 వరకు పరీక్షలు జరగనున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ నర్సింలు, డిపార్టుమెంటల్ అధికారి రాజేశ్వర్ తెలిపారు. పరీక్షా సమయం ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు జరగనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా తాగునీరు,వైద్య సిబ్బంది బందోబస్తు కోసం పోలీసు వారిని అదేవిధంగా పరీక్ష సెంటర్ పరిసర ప్రాంతంలో తహసిల్దార్ 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు.విద్యార్థులు పరీక్షా సెంటర్‌కు సమయానికి చేరుకోవడానికి ఆర్టీసి వారు బస్సు సౌకర్యం కూడా కల్పించినట్లు తెలియజేశారు. అందువల్ల విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష సెంటర్‌కు చేరుకోవాలని సూచించారు. మొదటిసంవత్సరం పరీక్షల్లో భాగంగా మొత్తం 473మంది విద్యార్థులు రెండవ సంవత్సరం పరీక్షలో భాగంగా 445 మంది విద్యార్థులు అనగా మొత్తం 918 మంది విద్యార్థులు ఈ పరీక్షా సెంటర్‌లో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా జరగడానికి ఇన్విజిలేటర్లకు ఇప్పటికే తగు సూచనలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలి మానస అనే హెల్ప్‌లైన్ నంబరన 14416 కూడా సంప్రదించవచ్చాన్నారు.



పరీక్షా సెంటర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

# ప్రజా పోలీస్ వ్యవస్థ ద్వారా నేర రహిత సమాజం కొరకే గ్రామాలకు వచ్చా..

**వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి**

**వనపర్తి క్రైమ్,మార్చి 14 ప్రభాతవార్త:** చట్టాలపై, నేరాలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని నేరుగా ప్రజలతో మమేకం కావడానికి తమ గ్రామాలకే వచ్చామని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కనిమెట్ట గ్రామంలో జిల్లా పోలీస్ బృందం ప్రజలతో మమేకం అయ్యారు. జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఆధ్వర్యంలో ప్రజలతో తమ ఊరి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేశారు. గ్రామం హైవే పక్కన ఉండడంతో హైవే క్రాసింగ్ చేయడంపై, సీసీ కెమరాలపై గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి స్థానిక ఎస్ఐ కు ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమస్య ఉంటే నేరుగా తనను ఆయన డీఎస్పీ, సీఐ లను నేరుగా నిర్భయంగా కలవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం తరువాత కనిమెట్ట బస్టాప్ లో చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎంపీపీ గుంతమౌనిక, కనిమెట్ట సర్పంచ్ బాదం రాణి, కొత్తకోట డీఎస్పీ ఆనంద్, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నాగశేఖర్ రెడ్డి, కనిమెట్ట గ్రామ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, గ్రామ మహిళ అధ్యక్షురాలు మంజులత లతో పాటు పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

# పీర్లగుట్టపై మౌలిక వసతుల కల్పనకు మంత్రి హామీ..

**వనపర్తి ప్రతినిధి,మార్చి 14 ప్రభాతవార్త:** శస్త్ర చికిత్స అనంతరం మినిస్టర్ క్వార్టర్స్ లో ఉన్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని పీర్లగుట్ల మేనేజింగ్ కమిటీ, ముస్లిం మత పెద్దలు షేక్ జహంగీర్, బీఆర్ఎస్ నాయకులు, వనపర్తి జిల్లా వక్ఫ్ ఆస్థుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. భగవంతుని ఆశీస్సులతో మంత్రి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి వారితో మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట పై హిందూ ముస్లింలందరు అత్యంత వైభవంగా, ఎం తో భక్తిశ్రద్ధలతో పవిత్రంగా జరుపుకునే పీర్ల పండుగ దృష్టిలో ఉంచుకొని భక్తు లందరికి సౌకర్యంగా ఉండేలా నీటి సౌకర్యం,షెడ్డు నిర్మానం అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు జబ్బార్, అహ్మద్, కంరు, పీర్లగుట్ట ముతవాలి హైదర్, మేనేజింగ్ కమిటీ సభ్యులు జాఫర్, నిరంజన్ , సుల్తాన, జనుద్దీన్, ముంతాజ్, మన్సూర్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని పరామర్శిస్తున్న పీర్లగుట్ట మేనేజింగ్ కమిటీ సభ్యులు

# పూర్వీకుల ఆధ్యాత్మికతలే పండుగలు..

**మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ముగిసిన రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు**

**తెల్కపల్లి,మార్చి14, ప్రభాతవార్త :** పూర్వీకుల ఆధ్యాత్మికతలే వారికి జరిగిన మేలు, ఆచార సంప్ర దాయాలు, పండుగలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గత ఏడు రోజులుగా జరుగుతున్న భాషమోని వంశం మత్స్యకారుల కులదైవం రేణుక ఎల్లమ్మ తల్లిముగింపు ఉత్సవాలకు వారు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక జడ్పీటిసి సుమిత్ర గ్రామ సర్పంచ్ సురేఖ బాలగౌడ్‌లతో కలిసి రేణుక ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కులదైవం ఉంటుందని వారి ఆచార సంప్రదాయాల ప్రకారం పండుగలు చేయడం వల్ల ఆ వంశం కుటుంబాలకు బంధువులకు మేలు కలుగుతుందని అన్నారు. అనంతరం మత్స్యకారులు నాగం జనార్ధన్‌రెడ్డిని, జడ్పీటిసి సుమిత్ర, గ్రామ సర్పంచ్ సురేఖ బాలగౌడ్ టీచర్ పర్వతాలును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మత్స్యకారులు ప్రజలు పాల్గొన్నారు.



రేణుక ఎల్లమ్మ తల్లికిపూజలు చేస్తున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న మత్స్యకారులు

# ఆస్థి పన్ను సకాలంలో వసూలు చేయాలి..

**జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్..**

**వనపర్తి ప్రతినిధి,మార్చి 14 ప్రభాతవార్త:** ఆస్థిపన్ను సకాలంలో వసూలు చేయాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీ సమీక్ష సమావేశం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరగగా టీకేపీల పూర్తి నివేదిక ఇవ్వాలన్నారు. మిగిలిన ల్యాండ్ సైట్లు ఒక్కో వార్డుకు గుర్తించబడిన జాబితా అందజేయాలని అన్నారు. ఆస్థి పన్ను/ నీటి పన్ను/ వాణిజ్య లైసెన్సులు/ షాప్ అద్దెలు సకాలంలో వసూలు చేయాలని అన్నారు. హరితహారం, నర్సరీ తయారీ నివేదికలు పంపాలని అన్నారు. కొనసాగుతున్న పనులలో జంతు సంరక్షణ కేంద్రం, ఎఫ్ఎస్ టీపీ,ఇంటిగ్రేటెడ్ వెజ్/నాన్ వెజ్ మార్కెట్, వైకుంఠదామం, డంపింగ్ యార్డు, సీసీ రోడ్డు, డ్రైనేజీ లు కొనసాగుతున్న ఇతర పనులను వివరించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా వార్డులలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ట్యాంకర్ల ద్వారా అవసరమైన చోట తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. ప్రాపర్టీ టాక్సులు ఈ నెలాఖారు వరకు వసూలు చేయాలని బడ్జెట్ తయారు చేయడానికి ఈనెల 25లోపు సమావేశం ఏర్పాటు చేసుకోని బడ్జెట్ రూపొందించాలని అన్నారు. ఎస్జీవో లతో మాట్లాడి చలివేంద్రాలు ఏర్పాటు, వేసవిలో మొక్కలు ఎండకుండా నీరు పట్టించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

# త్రయంబకేశ్వర ఆలయాన్ని సందర్శించిన మంత్రి నిరంజన్ రెడ్డి..

**వనపర్తి ప్రతినిధి,మార్చి 14 ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని ద్వాదశ జ్యోతిర్లింగాల్లోని ఒకటైన త్రయంబకేశ్వరాలయం (శివాలయం) రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి లు సందర్శించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే లు ఆల, బీరం హర్షవర్ధన్ రెడ్డి


మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట


# రోడ్డు ప్రమాద నివారణకు..

# భద్రత ప్రణాళిక తయారు చేయాలి..!

**రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర రహదారి భద్రత ప్రణాళిక తయారు చేయాలి**

**రహదారులపై ప్రమాదాలు జరిగే స్థలాలను తక్షణమే గుర్తించాలి**

**రహదారుల ఇంజనీర్లు, పోలీసు, ఆర్టీఓ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రోడ్డు ప్రమాదాలపై అధ్యయనం చేయాలి**

**జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశం**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 14 ప్రభాతవార్త :** జిల్లాలో ఎక్కువ నిడివి కలిగిన జాతీయ రహదారులతో పాటు ఆర్అండ్‌బి, పంచాయతీ రహదారులు ఉన్నాయని, వీటిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో నిర్వహించిన రహదారి భద్రత జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో అలాంటి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్యారోగ్య శాఖ తరపున ప్రణాళిక రూపొందించాలని డిఎంహెచ్ఓ కృష్ణను ఆదేశించారు. ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ ట్రాన్స్‌పోర్టు, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న, గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకువెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, ఆసపత్రులను ఎంపిక చేయాలని, అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ఒక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రహదారులపై ప్రమాదాలు సంభవించకుండా తీసుకునే చర్యలలో భాగంగా శాశ్వత చర్యలు చేపట్టాలని , అప్పటివరకు తాత్కాలికంగా ప్రమాదాలు నివారించేందుకు తాత్కాలిక ప్రణాళిక కూడా రూపొందించాలని జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్లను,ఇతర ఇంజనీర్లను ఆదేశించారు. ఇకపై జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని క్షేత్రస్థాయిలోనే సందర్శించిన తర్వాత అక్కడే నిర్వహిస్తామని, రహదారులపై జరిగే ప్రమాదాలు, రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు రేడియం, స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయడం, రహదారులపై జరిగే ప్రమాదాలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడం వంటివి చేపట్టాల్సిందిగా ఆయన ఆదేశించారు.ఇదే సమావేశంలో జరిగిన అక్రమ వాహనాల నిరోధంపై మాట్లాడుతూ అనుమతులు లేని, సామర్థ్యానిక మించి ఎక్కువ మందితో వెళ్లే వాహనాలపై దృష్టి సారించి అవిఅలా వెళ్లకుండా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, ఆర్టీసి, ఆర్టీఏ, ఇతర అధికారులను ఆదేశించారు. కెజి వీల్స్‌తో ట్రాక్టర్లు రహదారిపైకి రాకుండా ట్రాక్టర్లను అదుపు చేయాలని, ఈ విషయంపై కూడా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిందిగా ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో 44వ జాతీయ రహదారితో పాటు, 67వ నంబర్ జాతీయ రహదారి, 167 జాతీయ రహదారులు ఉన్నాయని, అంతేకాక 2 రాష్ట్ర రహదారులు ఉన్నాయని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్న 25 ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఇవన్ని ఎక్కువగా 44వ జాతీయ రహదారిపై ఉన్నాయని తెలిపారు. చాలా రోజులకు పూర్వం రేడియం స్టిక్కర్స్, ఇతర సైన్ బోర్డులు, జీబ్రాలైన్లు వేసి ఉండడం, వాహనాలు నిత్యం రద్దీ కారణంగా ఇవి సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉందని, మరొకసారి వీటన్నిటిని సరి చేయాలని ఆయన కోరారు. అంతేకాక జాతీయ రహదారిపై ట్రామాకేర్ సెంటర్‌లు కూడా లేవని, యూటర్నులు, క్రాసింగ్‌ల దగ్గర ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అదేవిధంగా మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో కూడా జీబ్రా క్రాసింగ్ లేకపోవడం ఎక్కువ యూటర్న్‌లు ఉండడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వెల్లడించారు. ట్రామాకేర్ సెంటర్‌తో పాటు, అంబులెన్స్‌ల సంఖ్యను పెంచాలని, సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులందరు కలిసికట్టుగా పనిచేస్తే రహదారిపై జరిగే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్లు, ఆర్అండ్‌బి ఇంజనీర్లు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఆర్టీఏ, ఆర్టీసి అధికారులు రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అదనపు ఎస్పీ రాములు, రోడ్ ట్రాన్స్‌పోర్టు డిప్యూటి కమిషనర్, దుర్గ ప్రమీల, ఆర్టీసి ఆర్ఎం శ్రీదేవి, ఆర్అండ్‌బి ఈఈ స్వామి, పంచాయతీరాజ్ ఈఈ నరెందర్‌రెడ్డి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. కృష్ణ, భూత్పూర్, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్లు నూరుల నజీబ్,మహ్మద్, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్ రమేష్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలి...

**-ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు అందించాలి.. - జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని స్థాయి పెంపుదల చేసిన జిల్లా ప్రభుత్వాసుపత్రిని వైద్య కళాశాలకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్న ప్రభుత్వాసుపత్రిని పరిశీలించడమే కాకుండా సంబంధిత వైద్యాధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థాయి పెంపు కొరకు చేపట్టిన రెనోవేషన్ పనులు ఇంకా ఎంత వరకు పెండింగ్‌లో ఉన్నాయి, అదనంగా చేయించిన పనుల బిల్లు చెల్లింపుపై తీసుకోవాల్సిన తదుపరి చర్యలేమిటని అడిగి తెలుసుకున్నారు. రెండు లిఫ్ట్‌లు ఏర్పాటు చేయడం, ఆపరేషన్ థియేటర్లలో టైల్స్, ఇతరత్రా పనులు పెండింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టర్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేసి ఆసుపత్రిని వైద్య కళాశాలకు అప్పగించే విధంగా చెక్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి స్థాయి పెంపుతో పాటు వైద్య సిబ్బంది, మౌళిక సదుపాయాలు సమకూర్చినందున ఇక నుంచి ప్రైవేటు ఆసుప్రతులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆరోగ్య శ్రీ సేవలు చేయడం ద్వారా ఆసుపత్రికి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో రెనోవేషన్ పనులు, ఆపరేషన్ థియేటర్ గదులను పరిశీలించారు. చిన్న చిన్న పనులు ఏమైనా ఉంటే వాటిని త్వరగా పూర్తి చేసి అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగడం పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, జనరల్ మేనేజర్ రవికుమార్, గైనకాలజిస్ట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ సుప్రియ, జనరల్ మెడిసిన్ డాక్టర్ వాణి, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌చంద్ర, ఆర్‌యం.ఓ దశరథ్, ఆర్‌యం.ఓ డాక్టర్ అజీమ్, కాంట్రాక్టర్ ఇమామ్ తదితరులు ఉన్నారు.



ఆసుపత్రి వైద్యాధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



వార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# ఆటోడ్రైవర్లు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సిఐ సీతయ్య

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 14, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం మక్తల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సీతయ్య మక్తల్ పట్టణంలో ఉన్న ఆటోడ్రైవర్లతో సిఐ కార్యాలయ ఆవరణలో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మక్తల్ టౌన్‌లో ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు మంచి చేసే సేవాగుణం కలిగి ఉండాలని, అలాగే ప్యాసింజర్స్‌ని తమ గమ్యస్థానాలకు జాగ్రత్తగా చేర్చాలని తెలిపారు. టౌన్‌లో ఆటోలను ఎక్కడపడితే అక్కడ ఆపరాదని ఆటో స్టాండ్‌లోనే నిలిపేయాలని ముఖ్యంగా రోడ్డు వెడల్పు ఉన్నప్రాంతాల్లో ఆటో స్టాండ్లను ఏర్పాటు చేసుకోవాలని అలాగే రోడ్డు వెడల్పు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా ఆటోలను పార్కుచేసుకోరాదని మక్తల్ టౌన్‌లో ఇకనుండి ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు పరచడం జరుగుతుందని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ముఖ్యంగా మైనర్లు ఆటోలు నడపరాదని ఎవరైనా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే ఆటోలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆటోలకు సంబంధించిన పత్రాలను తదగ్గరం ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. అలాగే ఆటోలో పరిమితికి మించి పర్మిట్ ఉన్నంత వరకే ప్రయాణీకులను ఎక్కించుకోవాలని, కూలీలను, విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకోరాదని సూచించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేయడం మాలక్ష్యం కాదని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సిఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై పర్వతాలు,ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ

# భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేస్తాం...

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల ప్రతినిధి,మార్చి 14, ప్రభాతవార్త :** భారత్‌మాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో భారత్‌మాల కార్యక్రమంలో భాగంగా సూరత్ నుండి చైన్నై వరకు నిర్మిస్తున్న ఆరులైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో జోగులాంబ గద్వాలజిల్లాలో భూములు కోల్పోయిన రాజోలి మండల రైతులు జిల్లా కలెక్టర్ కార్యాల యానికి చేరుకుని తమకు భూ నష్టపరిహారం ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారం తక్కువగా ఉందని ఎకరాకు రూ.50లక్షలు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. తమ భూములు వ్యవసాయం చేయడానికి రోడ్డు దాటాల్సి వస్తుందని అందుకు తగిన సౌకర్యం కల్పించాలని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. ఒక్కో అవార్డుకు ఒక్కో ధర ఇచ్చారని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. ఆర్డీఎస్ కెనాల్ పిల్ల కాలువలు ఏర్పాటు చేయకుంటే తమకు నీరు ఎలా పారుతుందని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. ఆర్డీఎస్ కెనాల్ ద్వారా పిల్ల కాలువలు నిర్మించేందుకు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులో మాట్లాడతానని తెలిపారు.సమావేశంలో సూపరింటెండెంట్ ఎలయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# విత్తన ప్రాసెసింగ్ ప్లాంట్ తనిఖీ..!

**- రిజిస్టర్లను నిర్వహించాలి - మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి14,ప్రభాతవార్త:** విత్తన ప్రాసెసింగ్ యూనిట్లలో రిజిస్టర్లను ఖచ్చితంగా నిర్వహించాలని లైసెన్సులను యూనిట్‌లో ప్రదర్శించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్ తెలిపారు. మంగళవారం భూత్పూర్ మండలంలోని వివిధ విత్తన ప్రాసెసింగ్ ప్లాంట్లను నాలుగు బృందాలతో కలిసి తనిఖీ నిర్వహించారు. అనుమతిపత్రాలు,ప్రాసెసింగ్, ఫౌండేషన్‌రిజిస్టర్లు లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. గడువు తీరిన విత్తనాలు విక్రయించరాదని సూచించారు. లూజ్ విత్తనాలు అమ్మరాదని హెచ్చరించారు. తనిఖీల్లో ఏడీఏ హైమావతి, జడ్చర్ల ఏడీఏ ఆంజనేయులు,దేవరకద్ర ఏడీఏ యశ్వంత్‌రావు, మహబూబ్‌నగర్ అర్బన్ వ్యవసాయ అధికారి శ్యాంయాదవ్,జడ్చర్ల, మిడ్జిల్,భూత్పూర్ మండలాల వ్యవసాయ అధికారులు గోపీనాథ్,సిద్దార్థ్,మురళీధ ర్‌రావు పాల్గొన్నారు.



విత్తనాల రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న డీఏవో

# భూగర్భ జలాలను పెంపొందించాలి..

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల ప్రతినిధి,మార్చి 14, ప్రభాతవార్త :** వర్షపు నీటిని ఒడిసిపట్టి పురాతన బావులను పరిరక్షించుకుని భూగర్భ జలాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో పురాతన బావుల పరిరక్షణలో వర్షపు నీటిని ఒడిసిపట్టి అభివృద్ధి చేయడంపై రిస్టోరేషన్ ఆఫ్ తెలంగాణ హిస్టారిక్ స్టెప్ వెల్స్ సంస్థతరపున కల్పన రమేష్ జిల్లా కలెక్టర్‌కు పురాతన బావుల సంరక్షణ నీటి పరిరక్షణపై వారు తయారు చేసిన ప్రాజెక్టు వర్క్‌ను జిల్లా కలెక్టర్‌కు వినిపించారు. తమ సంస్థ తరపున పురాతన బావుల పరిరక్షణ సంస్కృతి పరిరక్షణ వర్షపు నీటి ఆదా తదితర అంశాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. దీనిపై పూర్తి వివరాలు సేకరించి పురాతన బావుల పరిరక్షణకు వర్షపు నీటి ఆదా కొరకు తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, మున్సిపల్ కమిషనర్ నరసింహులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



రిస్టోరేషన్ ఆఫ్ తెలంగాణ హిస్టారిక్ స్టెప్ వెల్స్ సంస్థ తరపున తయారు చేసిన ప్రాజెక్టును కలెక్టర్‌కు అందజేస్తున్న దృశ్యం

## నేషనల్ మెరిట్‌స్కాలర్‌షిప్‌కు జీన్గరాల విద్యార్థిని ఎంపిక..



**దేవరకద్ర,మార్చి 14 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం జీన్గరాల ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్‌యంయంఎస్(నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్)కు ఎ ంపికైంది. 8వ తరగ తి స్థాయి ఎస్‌యంయంఎస్ జాతీయస్థాయి పరిక్షల్లో పాఠశాలకు చెందిన జే.అశ్విని అనే విద్యార్థిని ప్రతిభ కనబరచి ఈ మెరిట్‌స్కాల ర్‌షిప్‌కు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠ శాలలో మంగళవారం ఏర్పాటుచేసిన ఓ స మావేశంలో అశ్వినిని పాఠశాల ఉపాధ్యాయు లు,సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి,గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమిష్టి కృషితో అశ్విని ఈ మెరిట్‌స్కాలర్‌షిప్‌కు ఎంపికైందన్నారు. దాదాపు 12 నెలల పాటు అశ్వినికి నెలకు వెయ్యిరూపాయలు చొప్పున కేంద్రప్రభుత్వం అశ్విని బ్యాంకు అకౌంట్‌లో జమచేస్తుందన్నారు. మెరిట్‌స్కాలర్‌షిప్‌కు అశ్విని ఎంపికకావడం గ్రామానికే గర్వకారణమని సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. మిగతా విద్యార్థులు కూడ అశ్వినిని స్ఫూర్తిగా తీసుకొని విద్యారంగంలో బాగా రాణించాలన్నారు.

## మాదాసి కురువలను విస్మరిస్తే ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెపుతాం...

**అమరచింత,మార్చి 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదాసీ కురువల డిమాండ్లను అమలు చేయకుంటే వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెపుతామని తెలంగాణ మాదాసీ కురువ, మాదారి కురువ(ఎస్సీ) సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కుర్వ మల్లేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ మాదాసి కురువ, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మాదాసి కురువలకు న్యాయం



చేస్తామని రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చిన ఇప్పటి వరకు అమలు చేయడం లేదని, మాదాసి కురువలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఎంఆర్ఓ లకు ప్రభుత్వం జారీ చేసిన జీఓ లను అమలు చేసే విధంగా అధఙకారులకు ఉత్తర్వులు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బీ.ఆర్.అంబేద్కర్ కు పూలమాల వేసారు. మాదాసి కురువల మద్దతుగా కాంగ్రెస్, బీజేపీ, సీపీఎమ్ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, బాలరాజు, వెంకటయ్య, గోపి, హరీష్, సత్యన్న, శ్రీనివాసులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

**దేవరకద్ర,మార్చి 14 ప్రభాతవార్త:** దేవరకద్రలోని మండలం కౌకుంట్లలోని పొలైట్‌మాడల్ ప్రవేటుపాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేశాధారణలో పాఠాలు బోదించిన తీరు అందరిని ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో దాదాపు 40 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రిగా సంఘరాజు వ్యవహరించారు. అలాగే కలెక్టర్‌గా పవన్‌కుమార్,డీఈఓగా కావేరి,యంఈఓగా ఎస్.కావేరి,ప్రిన్స్‌పాల్‌గా వీణ,వైస్ ప్రిన్స్‌పాల్‌గా శివకుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యాబోదనలో ప్రతిభ కనబరచిన విధ్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు,ఉపాధ్యాయులు,గ్రామస్థులు,యవకులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న ఎస్‌ఐ

**వీపనగండ్ల,మార్చి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో ఎస్సై రామన్‌గౌడ్ తమ పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లుగా ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూముకుంట వాగు నుండి సంప్రత్రావుపల్లి, గోవర్ధనగిరి ఆయా గ్రామాల్లో అనుమతులు లేకుండా వాగు నుండి ఇసుకను తరలిస్తే వాల్టా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అక్రమంగా తరలిస్తున్న టీఎస్ 32 ఎ 7038 నెంబర్ గల నరటాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం..

**వీపనగండ్ల,మార్చి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కళాశాల ప్రిన్సిపల్ బి.రామ్ రెడ్డి తెలిపారు. వార్షిక పరీక్షలు మార్చి 13వ తేదీ నుండి29వ తేదీ వరకు జరుగుతాయని అదే విధంగా పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీళ్లు, విద్యార్థులకు ఆరోగ్యపరంగా చూసుకోవడానికి ఒక నర్సు అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9గంటల లోపు పరీక్ష కేంద్రంలో ఉండాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని ఈ సందర్భంగా వారు తెలిపారు.పరీక్ష కేంద్రంలో సీసీ కెమరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రానికి మొదటి సంవత్సరం విద్యార్థులు 108,అదే విధంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 77మందిని కేటాయించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా పరీక్ష కేంద్రం చుట్టూ 144 సెక్షన్ కూడా విధించామని ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో జరిగే ఏర్పాట్లను తహసిల్దార్ పాండు నాయక్ పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రానికి ఛీఫ్ సూపరిండెంట్‌గా బి.రామ్ రెడ్డి, డిపార్టమెంట్ ఆఫీసర్ గా పి.జ్ఞానేశ్వర్ రెడ్డి ని నియమించడం జరిగింది.



## గోపాల్‌దిన్నెలో స్వయం పరిపాలన దినోత్సవం

**ఇటిక్యాల,మార్చి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోపాల్‌దిన్నె గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్స వాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్స వంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి, తోటి విద్యార్థినీ, విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాలరాజ్ తోటి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను పర్యవేక్షించారు. జిల్లా విద్యాధికారిగా శ్రీనివాస్, మండల విద్యాధికారిగా నిషి, విధులు నిర్వర్తించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు బీసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోల్కంపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**మూసపేట,మార్చి 14 ప్రభాతవార్త :** మూసపేట మండల పరిధిలోని పోల్కంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులే తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఘనంగా స్వయం పరిపాలన దినోత్స వ వేడుకలు జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయుడిగా రామకృష్ణ, ఉపాధ్యాయులుగా సాయికీర్తన, నందిని, వైష్ణవి, శ్రీధర్, భానుప్రసాద్, ప్రశాంత్, వెంకటేష్, అరవింద్, రమేష్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మన్యం, ఉపాధ్యాయులు రాఘవేంద్ర, పుష్పలత, సిఆర్‌పి వసంత, ఎస్ఎంసి చైర్మన్ శ్రీశైలం పాల్గొన్నారు.



# వాల్మీకి బోయ జాతి పుట్టుకతోనే గిరిజనులు..

### కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో తీర్మానం చేయాలి..

**వనపర్తి టౌన్,మార్చి 14 ప్రభాతవార్త:** రామాయణ గ్రంథకర్త మహర్షి వాల్మీకి చరిత్ర స్కూల్ పాఠ్యాంశాల్లో 7,8,9,10 తరగతుల్లో ముద్ర ఉంచాలని, వాల్మీకి బోయలను ఎస్టీలుగా తొలగించి అణచివేశారని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మమర్షి, ఆదికవి రామాయణ గ్రంధకర్త వాల్మీకి జయంతి ని జాతీయ సెలవు పండుగ దినంగా గుర్తించాలని ఆయన కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో వాల్మీకి బోయలను ఎస్టీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని, సీఎం కేసీఆర్, రాష్ట్ర ఎంపీలు పార్లమెంట్ లో మాట్లాడాలని అన్నారు. 1956ముందు ఎస్టీ జాబితాలో ఉన్న వాల్మీకులను రాజకీయ కారణాలతో గిరిజనుల జాబితా నుండి తొలగించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర రాకముందు తెలంగాణ వస్తే మొదటి పని వాల్మీకి బోయలను ఎస్టీ, ఎస్సీ జాబితాలో చేరుస్తానని అన్నారని గుర్తు చేశారు. 2016లో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సమగ్రమైన నివేదిక ను అందించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017లో అసెంబ్లీలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుసూనత బిల్ నెం:6/2017ను తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది కానీ కేంద్రం బిల్లును పెండింగ్ లో పెట్టింది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయం ముందు వాల్మీకి స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు నవంబర్ 10, డిసెంబర్ 10/12/2022 నెలరోజుల పాటు దీక్షలు కొనసాగుతున్న సందర్భంలో సీఎం కేసీఆర్ డిసెంబర్ 4/12/22 నాడు మరోసారి పాలమూరు బహిరంగ సభలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీ తీర్మానం చేసి పంపుతామని తెలిపారని అన్నారు. సీఎం కేసీఆర్ మాట నిలబెట్టుకున్న ప్రకారం బోయల బాధను అర్థం చేసుకొని ఫిబ్రవరి 09/01/23 లో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మరోసారి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో ఏకగ్రీవం తీర్మానం చేసునతన్నామని అసెంబ్లీలో చెప్పడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ సారథ్యంలో పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం పై ఒత్తిడి తెచ్చే విధంగా బాద్యత కేసీఆర్ తీసుకోవాలని మేము కూడా బీజేపీ ఎంపీ లపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు.కేంద్ర బీజేపీ ఎంపీలపై, ఎస్టీ రిజర్వేషన్ బిల్లుకు సహకరించాలని లేకపోతే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష ఆ తరువాత ఆమరణ నిరాహార దీక్ష కూడా వెనకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుసిరెడ్డి స్వామి, గోవర్ధన్ నాయుడు, రామచందర్ నాయుడు, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి బోయ నాయకులు

## ప్రభుత్వం కంటి వెలుగు అద్భుతం :సర్పంచ్ అయ్యమ్మ

**ఇటిక్యాల,మార్చి 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వం లేని రాష్ట్రంగా తయారు చేసేందుకు ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతున్నదని గ్రామాలలోని ప్రతి ఒక్కరూ ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారికి ఇక్కడే ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేస్తున్నట్లు సర్పంచ్ అయ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, కంటి వెలుగు డాక్టర్లు జ్ఞాని వెంకటపతిరాజు గ్రామ ప్రజలకు వివరించారు. మంగళవారం మండల పరిధిలోని ఉదండాపురం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అయ్యమ్మ, డా. జ్ఞాని వెంకటపతిరాజు, ఎంపిటిసి కేశవన్నతో కలిసి పంచాయతీ కార్యదర్శి సరస్వతి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. 11 రోజులపాటు గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతున్నదని 18 ఏళ్లపైబడిన వారందరూ తమ ఆధార్ కార్డును వెంట తీసుకుని వచ్చి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించుకుని అర్హులైన వారు ఉచితంగా కళ్లద్దాలు పొందవచ్చని వారు గ్రామ ప్రజలను కోరారు. ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో డా. జ్ఞాని వెంకటపతిరాజు,సర్పంచ్ అయ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఎంపిటిసి కేశన్న, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రనాగమ్మ, డాటా ఎంట్రీ ఆపరేటర్ యువరాజు, ఆప్తాలమిస్ట్ టెక్నిషియన్ మహేష్, ఎఎన్ఎంలు మహేశ్వరి, లక్ష్మి, అంగన్‌వాడి టీచర్లు పద్మమ్మ, సుంకులమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పంచాయతీ కార్యదర్శి

## మన్యంకొండ గుట్ట ఎక్కిన వేంకటేశ్వరస్వామివారు..

### -వారం రోజులపాటు దిగువకొండ వద్ద సతిసమేత పూజలు అందుకొన్న స్వామివారు

**దేవరకద్ర,మార్చి 14 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యం కొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామివారు సోమవారం రాత్రి గుట్ట ఎక్కారు. దిగువకొండ వద్దనున్న మన్యంకొండలో శ్రీ అలివేలుమంగ తాయారు భ్రహ్మోత్స వాల సందర్భంగా స్వామివారు గుట్ట దిగారు, అయితే అమ్మవారు ఉత్స వాలు ముగియడంతో యదాప్రకారం మన్యంకొండ గుట్ట ఎక్కారు. ఈ సందర్భంగా అలివేటుమంగతాయారు సమేత వెంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన పల్లకిలో స్వామివారిని ఊరేగింపుగా గుట్టపై తీసుకెళ్ళారు. పురోహితుల వేధమంత్రాలు,కాగడాల వెలుతురు,సన్నాయివాయిద్యాల మద్య స్వామివారి ఆ ఊరేగింపు ముందుకు కదిలింది. స్వామివారిని రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారిని గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో స్వామివారిని గుట్టపైకి తీసుకెళ్ళున్న అర్చకులు (ఇన్‌సెట్లో) అలంకరణలో స్వామివారు

## కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి..

**వనపర్తి టౌన్,మార్చి 14 ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. మర్రికుంట పాలకేంద్రం నుండి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి రావడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఉన్న గ్రామ పంచాయితీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారు. గ్రామపంచాయితీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయితీ కార్మికులకు కేటగిరీలుగా వేతనాలు పెంచాలని పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయితీ కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలని ప్రతి గ్రామపంచాయితీ కార్మికునికి దళిత బంధు వర్తింపజేయాలని కోరారు. ప్రతి కార్మికుడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈఓకి వినతిపత్రం అందజేయడం జకిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, పంచాయితీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు హనీఫ్, జిల్లా నాయకులు లక్ష్మన్న, నారాయణ, దాసరాజు, రామచంద్రయ్య, చెన్నమ్మ, నాగమ్మ, సీఐటీయు నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.




కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయు జిల్లా నాయకులు

## వేణుగోపాల స్వామి ఆలయ భూమిని కాపాడుకుందాం..

### పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో..

**పెబ్బేరు,మార్చి 14 ప్రభాతవార్త:** పెబ్బేరులో ప్రతి శనివారం జరిగే సంత స్థలం వేణుగోపాల స్వామి ఆలయం పేరిట ఉందని దాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుందామని ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దఎత్తున ధర్నా ర్యాలీ నిర్వహించి సుభాష్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ పెబ్బేరు అభివృద్ధికి ఆదాయ వనరుగా ఉన్న శనివారం జరిగే సంత స్థలం ఎండోమెంట్ భూమి 30ఎకరాల 19గుంటలు ఉందని అన్నారు. దాదాపుగా 40 సంవత్సరాల పైనే అక్కడ సంతలో క్రయవిక్రయాలు జరుగుతున్నాయని వారు అన్నారు. పెబ్బేరు పురపాలక పట్టణం సంత వేలం ద్వారా రూ.కోట్ల ఆదాయంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వందల కుటుంబాలు సంత వల్ల జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. అలాంటి స్థలాన్ని అన్యాక్రాంతం చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని దాన్ని అందరు ఐక్యమత్యంతో అడునడకోవాలని అన్నారు. దీన్ని అడ్డుకోవడానికి పట్టణంలోని ప్రతి ఒక్క పౌరుడు కదిలి రావాలని అన్నారు. ఎండోమెంట్ స్థలాన్ని సంత పేరిట పెబ్బేరు మున్సిపాలిటికీ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఆలయ భూమిని పరిరక్షించే క్రమంలో మేము ఏ త్యాగానికైన సిదనదంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో అచలపక్షం నాయకులతో పాటు ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ భూమిని కాపాడాలని రాస్తారోకె చేస్తున్న పరిరక్షణ సమితి

## ఘనంగా లలితా పబ్లిక్ హైస్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం..

**వనపర్తి టౌన్,మార్చి 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని లలితా పబ్లిక్ హైస్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్స వం నిర్వహించడం జరిగింది. చిన్నారులు ముతోటి విద్యార్థులకు చక్కటి పాఠాలు బోదించారు. వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి ఎల్.పవిత్ర, ద్వితీయ బహుమతి జి.మహేష్, కె.హేమ ప్రసాక , మణికంఠ, శన్ముఖులు అందుకున్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్స వంలో భాగంగా ఆకర్ష అనే విద్యార్థి ప్రధానోపాధ్యాయులుగా, హసీన బేగం డీఈఓ గా వ్యవహరించారు. ఈ చిన్నారులు నేడు ఇంత ఆనంద ఉత్స వాల మధ్య స్వయం పరిపాలన దినోత్స వం జరుపుకోవడం ప్రతిభ గుర్తించడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ నేడు సమాజంలో తల్లిదంనరడులు తమ పిల్లలను డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని ఆశపడుతున్నారని కానీ అన్నింటికంటే ప్రధానమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని మర్చిపోతున్నారని అన్నారు. రాబోయే తరాల్లో ఉపాధ్యాయుల కొరత ఖచ్చితంగా ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కవిత రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటయ్య, ప్రశాంతి, లలిత, వరలక్ష్మీ, గంధం దుర్గ, పుష్పలత, విద్యార్థులు పాల్గొన్నారు.




స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

## విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం..

### మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్..



**వనపర్తి టౌన్,మార్చి 14 ప్రభాతవార్త:** వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా జమ్మి చెట్టు నుండి పాలి టెక్నిక్ కళాశాలం భవనం వరకు మిగిలిపోయినటు వంటి విద్యుత్ పనులను వెంటనే పూర్తి చేయాలని మున్సి పల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ విద్యుత్ ఎస్సీ డీలను కో రారు. ఇందుకు సంబందించిన మున్సి పాలిటీ నుంచి విద్యుత్ అధి కారులకు చెల్లించాల్సి న డబ్బులను చెల్లించడం జరిగిందన్నారు. వి ద్యుత్ మెటీరియల్ వెంటనే విడుదల చేసి కాంట్రాక్టర్లను పని పుర మాయించాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ఈడీఈ మున్సి పల్ కమీషనర్ విక్రం సింహారెడ్డి, ఏఈ భాస్కర్ పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు...

### -రూ.6319 ధర పలికిన కింటాల్ ఆముదాలు

**దేవరకద్ర,మార్చి 14 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 10 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.6319 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6269 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## టీబీ డే సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మెన్ గట్టు



**వనపర్తి టౌన్,మార్చి 14 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో 19వ వార్డులో టీబీ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సి పల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు టీబీ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. టీబీ రహిత దేశంగా ప్రతి ఒక్కరు బాద్యత తీసుకొని టీబీ ని తిప్పి కొట్టాలని ఎందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సి లర్ చంద్రకళ కృష్ణ యాదవ్, రహీం పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్...



**వనపర్తి టౌన్,మార్చి 14 ప్రభాతవార్త:** స్థానిక 13వ వార్డు, 19వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాలు ప్రారంభించిన మున్సి పల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సాంథనిక కౌన్సి లర్లు పుట్టపాకుల మహేష్ చంద్రకళ కృష్ణ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని తద్వారా ముందు ముందు కంటి చూపు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇంత గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రజలందరు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రహీం, బండారు కృష్ణ, కవిత, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

**●ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి**



పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని మార్చి 15 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందిగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కల్వకుర్తి ప్రిన్సిపాల్, ఎగ్జామ్ చీఫ్ సూపరింటెం డెంట్ సురేందర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 9 గంటల తర్వాత ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాలకు అనుమతించబడదన్నారు. వైఆర్ఎంలో 347 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 264, న్యూఎరా కళాశాలలో 215, ఎంజెపి కల్వకుర్తి లో 242, ఎంజెపీ ఊర్కొండలో 223, ఎస్‌కేజెలో 219 మంది చొప్పున విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో ఎగ్జామ్ కస్టోడియల్ వేణయ్య, అధ్యా పకులు సదానందం గౌడ్, రాజేష్, మల్లేష్, రమాకాంత్, నయీమ్, శ్రీనివాస్, బాల్‌రాజు, భీమేష్, గిరిబాబు, సంతోష్, లక్ష్మయ్య, కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవలే లయన్స్‌క్లబ్ ధ్యేయం

**- మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు**



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 14 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ ధ్యేయమని క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్‌లో లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు లయన్స్‌క్లబ్‌ల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు అందేలా చేస్తున్నామని రమేష్‌బాబు చెప్పారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, ప్రయాణం చేసే ప్రయాణీకుల ఆకలి తీర్చే కార్యక్రమం ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్, క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి దుగ్గి వెంకటేష్, జాయింట్ సెక్రటరి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పీఆర్‌ఓ అప్పాయిపల్లి శ్రీనివాస్, గుబ్బ ఈశ్వరయ్య, తర్నికల్ శ్రీనివాస్, గోవిందు శ్రీనివాస్, ఉప్పు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



జింకలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న చిన్నారులు

**ఇటిక్యాల, మార్చి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో గల అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకుని చిన్నారులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జిల్లా మహిళా సంక్షేమశాఖ అధికారిగా స్త్రీ, శిశు సిడిపిఓగా వర్షిణి, సూపర్‌వైజర్‌గా శ్రావణి, అంగన్‌వాడి టీచర్లుగా మోక్షిత, నిఖితలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ రేణుక, ఆయా మండల చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర

**●మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి**



హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 14 ప్రభాతవార్త:** ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా తిమ్మాజిపేట మండలం కొడుపర్తి గ్రామంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రను మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడు లేనటువంటి, ఎప్పుడు చూడని కనీ, విని ఎరుగని విధంగా రాహుల్‌గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడో పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయుటటువంటి యాత్ర అని పేర్కొన్నారు. దేశంలో విభజించి పాలించే ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరితో ప్రేమ, స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి జీవించి దేశ ప్రజలందరు ఏకతాటిపై నడవాలని రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. భారత్ జోడో పాదయాత్ర యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేసేలా హాత్ సే హాత్ జోడో అభియాన్ అని ప్రతి వీధికి, ప్రతి ఇంటికి, ప్రతి గడపకు తెలియజేసేలా కార్యక్రమాన్ని ప్రారంభించాలని మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, అశోక్, భాస్కర్, నాగం శశిధర్‌రెడ్డి, బాలగౌడ్, రవికుమార్, మల్లయ్యగౌడ్, వెంకట్రామ్‌రెడ్డి, సుమిత్ర, లక్ష్మయ్య, పాండు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం



పరీక్ష హాలును పరిశీలిస్తున్న అధికారులు

**మద్దూరు, మార్చి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారంజరిగే ఇంటర్ పరీక్షలకు ప్రభుత్వ కళాశాల యాజమాన్యం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 2022,23 విద్యా సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం 254 మంది, రెండో సంవత్సరం 232 మంది, విద్యార్థులే పరీక్షలు రాస్తున్నట్లు ప్రిన్సిపల్ మదిలేటి తెలిపారు. పరీక్ష కేంద్రం లోపలికి ఉదయం 9 గం.ల వరకే అనుమతి, ఆ తర్వాత ఒక నిమిషం లేట్‌గా వచ్చిన పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్, ఎలక్ట్రిక్ వస్తువులు అనుమతి లేదని అన్నారు. పరీక్ష కేంద్రం దగ్గర 144 సెక్షన్, మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సమాచారం ఇవ్వనందుకు తహసీల్దార్‌కు స.హ నోటీసు మంజూరు

**ఉట్కూర్, మార్చి 14, ప్రభాతవార్త:** మండల కేంద్ర పరిధిలోని మోగ్దుంపూర్ గ్రామానికి చెందిన సమాచార హక్కు చట్టం 2005 పరిరక్షణ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొనింటి నరసింహులు సమాచార దరఖాస్తును 19.01.2023 నాడు ఉట్కూర్ మండలంలోని అన్ని గ్రామాలలో 2019 నుండి ఎల్ఆర్ఎస్ ప్రకారం ఎన్ని గ్రామాలలో ఇండ్ల నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారు వాటి వివరాలు, అది మొగ్దుంపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 576లో గ్రామం మొత్తం ఇందులోఉందని కాని ఇప్పటికి రైతుబంధు డబ్బులు వస్తున్నాయని సమాచారం కోరగా ఇవ్వలేకపోవడంతో ఆర్డీఓకు అప్పీల్ చేయగా 28.02.2023 తేదీన చేశాడు, విచారణకు 20.03.2023 స.చ చట్టం ప్రకారం తహసిల్దార్‌ను విచారణకు రావాలని ఆదేశించారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

**మక్తల్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 2023, 24 ఏడాదికి 6,7,8,9 తరగతుల్లో (బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ) ప్రవేశాలకు దరఖాస్తు గడువు ఈ నెల 13 వరకు ఉన్న గడువును 16 వరకు పొడిగించినట్లు గురుకుల సొసైటీ కార్యదర్శి రొనాల్డ్‌రోస్ నిర్ణయం తీసుకున్నట్లు ఉట్కూర్ (మక్తల్) గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునిత ఒకప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి సాధారణ గురుకులాల్లో 2023, 24ఏడాదికి అయిదో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ఈనెల 16 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు సంబంధిత గురుకుల సొసైటీల వెబ్‌సైట్లను చూడాలని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సునిత తెలిపారు.

## ముగిసిన మహిళా దినోత్సవ వారోత్సవాలు



మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని సన్మానిస్తున్న దృశ్యం

**కొత్తకోట, మార్చి14 ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపాలిటీలో మహిళా దినోత్సవ వారోత్సవాలు మంగళవారం ముగిసాయి. ఈనెల 8వ తేదీన ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలో మహిలలకు వంట పని, ముగ్గులు, గోరింటాకు, కుర్చీల ఆటతో వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అందుకు ప్రతి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది తమ కుటుంబాలను బాగుపరుచుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో మహిళ బిల్లును సాధించేత వరకు మహిళలంతా ఏకతాటిపై నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజూనియర్ కళాశాలప్రిన్సిపల్ హైమావతి, ప్రధానోపాధ్యాయులు మంజులత, కవితరాణి, వార్డెన్ సుజాత పాల్గొన్నారు.

## మాదిగల ఐక్య వేదిక అధ్యక్షుడికి ఘన సన్మానం

**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త:** మండల మాదిగల ఐక్య వేదిక అధ్యక్షులుగా ఎన్నికైన మీసాల అంజయ్యను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్‌కుమార్ యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల అభ్యున్నతి కోసం కృషి చేయాలని అంజయ్యకు సూచించారు. కార్యక్రమంలో వెంకటేష్ ముదిరాజ్, అంజిమాస్టర్, రమేష్, సంతోష్, యాదగిరి, సత్యనారాయణ, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## దక్షిణ భారత కరాటే పోటీల్లో విద్యార్థులకు గోల్డ్‌మెడల్



పతకాలు సాధించిన కరాటే విద్యార్థులు

**మూసాపేట, మార్చి 14 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈనెల 12న దక్షిణ భారత కరాటే పోటీల్లో పాల్గొని ఆఫ్రీన్ 7వ తరగతి విద్యార్థిని బంగారు పతకం సాధించగా కళ అనే విద్యార్థిని కాపర్ పతకం సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పతకాలు సాధించిన విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ విజయం సాధించిన విద్యార్థులకు కరాటే శిక్షణ అందించిన మాస్టర్ సత్యనారాయణను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ తిరుపతయ్య మాట్లాడుతూ బాలికల ఆత్మరక్షణ కోసం కరాటే మాస్టర్ సత్యనారాయణ మండలంలోని వివిధ పాఠశాలలో విద్యార్థినిలకు ఉచిత శిక్షణనిస్తూ దక్షిణ భారత కరాటే పోటీల్లో బహుమతులు తీసుకొచ్చిన సందర్భంగా అందుకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ సత్యనారాయణకు మూసపేట మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ఎస్ఎంసి చైర్మన్ తిరుపతయ్య, కరాటే మాస్టర్ సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న బీఎల్‌ఓ డబ్బులు చెల్లించాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్వాడీ టీచర్స్

**వీపనగండ్ల, మార్చి 14 ప్రభాతవార్త:** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న బీఎల్ఓ డబ్బులు చెల్లించాలని దర్నాచేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు గత నాలుగు, ఐదు సంవత్సరాల క్రితం బీఎల్ఓ గ పనిచేయడం ద్వారా ఇవ్వాల్సిన డబ్బులు నేటికి ఇవ్వకపోవడంతో చాలా ఆందోళన చెందు తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాలో బీఎల్ఓ డబ్బులు ఇచ్చారని, కొల్లాపూర్ నియోజకవర్గంలోని బీఎల్ఓ లకి నేటికి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న బీఎల్ఓ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు సుగుణబాయ్, లక్ష్మీదేవి, మాధవి, సువర్ణ, లక్ష్మీ, నాగేశ్వరమ్మ, తిరుపతమ్మ, గోవిందమ్మ, కృష్ణమ్మ వివిధ గ్రామాలకు సంబందించిన అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

## విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పంపిణీ



విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్స్ అందిస్తున్న యువశక్తి ఫౌండేషన్ సభ్యులు

**వనపర్తి ప్రతినిధి(జల్లాఘణపురం), మార్చి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికి ఎగ్జామ్ ఫ్యాడ్స్ అందజేశారు. అలాగే గత నెలలో దేశ నాయకుల జయంతుల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా ఎంఆర్ఓ భానుప్రకాష్ హాజరైన ఆయన విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. యువ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ విద్యార్థులందరు పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకొచ్చి తల్లిదండ్రులకు కళాశా లకు మంచిపేరు తీసుకురావాలని అలాగే జీవితంలో మంచి పౌరులుగా ఎదగాలని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆలక్ష సాధనకు ధీటుగా క్రమశిక్షణ తో కృషి చేస్తూ వివిధ రంగాల్లో స్థిరపడాలని, సమాజానికి ఆద ర్శంగా నిలవాలని, దేశ నిర్మాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఫాడ్స్ దాత ఎస్.ఎల్.మురళీకృష్ణ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాధ, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు, స్టేట్ సెక్రటరీ గోనెల గణేష్, జిల్లా సెక్రటరీ గోనెల హరి కృష్ణ, మండల ప్రెసిడెంట్ శివకృష్ణ, మండల ప్రదాన కార్యదర్శి శివరామకృష్ణ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశపరీక్షలో

## ప్రతిభ చాటిన విద్యార్థులు



నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించిన విద్యార్థినిలు

**ఉట్కూర్, మార్చి14, ప్రభాతవార్త:** నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) ప్రవేశ పరీక్షలో మెరిసిన నిడుగుర్తి పాఠశాల విద్యార్థులు ఉట్కూర్ మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలో విద్యార్థులు ఇటీవల నిర్వహించిన 8వతరగతి నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు ముగ్గురు అర్హత సాధించడంపైన ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మావిద్యార్థులు వైష్ణవి, నిర్మల, నవనీత ఎన్ఎంఎస్ఎస్ పరీక్షకు అర్హత సాధించడం సంతోషించదగ్గ విషయం అని, మా పాఠశాల విద్యార్థులు గతకొన్ని సంవత్సరాలుగా వరుసగా ప్రతి సంవత్సరం ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పరీక్షకు ఎంపిక కావడం ఒక ఆనవాయితీగా కొనసాగుతుంది. తద్వారా విద్యార్థుల డ్రాపవుట్స్ తగ్గి విద్యార్థులు ఉన్నతవిద్య కొనసాగించడం కోసం వారి, వారి కుటుంబాలకు ఒక అండగా నిలబడుతుందని అన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ.12 వేల ఉపకార వేతనం లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కేవలం పాఠ్యపుస్తకాల విషయాలకే పరిమితం కాకుండా పోటీ పరీక్షల్లో కూడా నెగ్గేలా ప్రతిరోజు వారికి ప్రత్యేక శ్రద్ధతో తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కేవలం పాఠ్యపుస్తకాల విషయాలకే పరిమితం కాకుండా పోటీ పరీక్షల్లో కూడా నెగ్గేలా ప్రతిరోజు వారికి ప్రత్యేక శ్రద్ధతో తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నిడుగుర్తి పాఠశాల అంటేనే జిల్లాలో ఎన్ఎంఎంఎస్ సాధించే పాఠశాలగా పేరు కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు సునిత, వెంకటప్ప, సుజాత, సలాం, లియకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## రూ.2లక్షల ఎల్‌ఓసీ అందజేసిన మంత్రి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి వీధికి చెందిన వీరాబాయి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.2లక్షల ఎల్ఓసీ ని హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో లబ్దిదారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అందజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జనుంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జనుంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ వరలక్ష్మీ

**పెద్దమందడి, మార్చి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం జనుంపల్లి సుధాకర్‌రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఛత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో జనుంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ వరలక్ష్మీ, జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. మొదటి బహమతి రూ.20వేలు, రెండవ బహుమతి రూ.10వేలు జనుంపల్లి భాస్కర్ రెడ్డి ప్రకటించారు. మొదటి రోజు వనపర్తి డిగ్రీ కళాశాల విద్యార్థులు దొడగుంటపల్లి యూత్ క్రికెట్ టీం సభ్యులు పాల్గొన్నారు. క్రీడాకారులకు వసతులు కల్పించినట్లు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు జానకిరాములు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్, గోవిందారెడ్డి, అశోక్ రెడ్డి, ఎంపీటీసీ భర్త రాజశేఖర్ శెట్టి, నరేందర్ గౌడ్, రామ్ రెడ్డి, కొమ్ముల రెడ్డి, దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలప్ప, క్రికెట్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఛత్రపతి యూత్ అసోసియేషన్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## ముక్తికి మార్గం హనుమాన్ మాలధారణ



పూజ నిర్వహిస్తున్న ఆంజనేయస్వామి దీక్షాపరులు

**మక్తల్, మార్చి 14, ప్రభాతవార్త:** ముక్తికి మార్గం హనుమాన్ మాలధారణ అని 41 రోజులపాటు నియమ నిష్టలతో దీక్షకాలం పూర్తిచేసుకుని కిష్కింద యాత్రచేసి స్వామి వారికి ఇరుముడి సమర్పించిన వారి జన్మ సార్థకమని ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంపొందించుకోవాలని గురుస్వాములు శరణప్ప సీతారాములు అన్నారు. మంగళవారం సాయి విజయ కాలనీలో హనుమాన్ దేవాలయంలో స్వాములు స్వామివారి మూలవిరాట్ విగ్రహానికి సింధూరలేపనం, మహాభిషేకం, హనుమాన్ దండకం, అష్టోత్తర నియమావళి, ప్రత్యేక పూజలతో పాటు పుష్పాలంకరణ మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అకిల్, వసంత్, గణేష్, బండి అకిల్, మధు, బాల్‌రాజ్, శివ, విజయ్, అనిల్, శ్రీకాంత్, శివతేజ భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే విద్యార్థులైన వేళ



**ఉట్కూర్, మార్చి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సిపిఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. పాఠశాల హెడ్మాస్టర్‌గా నమిత ప్రసన్న, కలెక్టర్‌గా శివశంకర్, డీఈఓగా నవనీత, ఎంఈఓగా గణేష్‌లు వారి వారి విధులు చక్కగా నిర్వహించడం జరిగింది. 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కగా పాఠ్యాంశాలు బోధించడం జరిగింది. తదనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో హెచ్ఎం సునంద, ఉపాధ్యాయులు గోపాల్, శిరీష, అనిల్, సంగీత పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయాభివృద్ధికి రూ.21వేల విరాళం

**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామంలో పోచమ్మ ఆలయాభివృద్ధికిగాను గ్రామానికి చెందిన మెండె వెంకటయ్య రూ.21వేలను ఆలయ నిర్వాహకులకు అందించారు. అదే విధంగా చైతన్య పాఠశాల కరస్పాండెంట్ దశరథ్ భీమమ్మ రూ.5 వేలను అందించారు. విరాళలు అందించిన దాతలనుఆలయ నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చాలు రాములు, చైర్మన్ బుచ్చిరెడ్డి, మెండె కొండలుయాదవ్, సుధాకర్‌రెడ్డి, నర్సి రెడ్డి, తదితరులు ఉన్నారు.



## మాదిగల ఐక్య వేదిక అధ్యక్షుడికి ఘన సన్మానం



మీసాల అంజయ్యను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి14 ప్రభాతవార్త:** మండల మాదిగల ఐక్య వేధిక అధ్యక్షులుగా ఎన్నికైన మీసాల అంజయ్యను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్‌కుమార్ యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల అభ్యున్నతి కోసం కృషి చేయాలని అంజయ్యకు సూచించారు. కార్యక్రమంలో వెంకటేష్ ముదిరాజ్, అంజిమాస్టర్, రమేష్, సంతోష్, యాదగిరి, సత్యనారాయణ, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## మృతి చెందిన పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి



పంచాయతీ కార్మికుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త:** మృతి చెందిన పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ పంచాయతీల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బావండ్ల మురళీధర్ అన్నారు. కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామ పంచాయతీకి చెందిన కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధకరమని, ఆయన మృతికి నిరసనగా వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన పంచాయతీ కార్మికుడికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. చాలీ చాలనిజీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని, వారికి ప్రతి నెల రూ.10 వేలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షులు యాదయ్య,ఉపాధ్యక్షులుమహిపాల్, కార్యదర్శి బొజ్జయ్య, సభ్యులురుక్కయ్య,పరమేష్, భూమయ్య, శంకర్‌తో పాటు నరేష్ ఉన్నారు.

## బీజేవైఎం నాయకుల అరెస్ట్



అరెస్ట్ అయిన బీజేపీ నాయకులు

**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం భూములను ప్రైవేటు వ్యక్తులకు దారదత్తం చేస్తున్నందుకు నిరసనగా చలో తుక్కుగూడ వెళ్తున్న బీజేవైఎం నాయకులు కంఠం రవికుమార్, రేవల్లి మల్లేష్‌లతో పాటు మరికొంత మందిని పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ శ్రీనగర్ క్యాబ్ సీటిలో బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన విలువైన భూమిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రైవేటు వ్యక్తులకు దారదత్తం చేస్తున్నారని, దేవాలయాలకు సంబంధించిన భూములను ఆక్రమించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. అరెస్ట్ చేసిన బీజేవైఎం నాయకులను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం నాయకులు కానుగుల బాలకృష్ణ, అనిల్, శివప్రసాద్, శ్రీకాంత్, కుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అంబరామలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు



**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా విరజిల్లుతున్న గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మొదలైన బ్రహ్మోత్సవాలు ఈ నెల 4వ తేదీ వరకు అంగరంగా వైభవంగా కొనసాగాయి. ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలను మంగళవారం దేవాదాయ పరిశీలకురాలు మీనాధరి ఆధ్వర్యంలో సీల్ చేసిన హుండీలను తెరిచి లెక్కించగా రూ.2.33.409ల ఆదాయంవచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, ఈఓ రఘు, గ్రామస్తులు కృష్ణయ్య, మైసయ్య, కృష్ణారెడ్డి, అర్చకులు బాలస్వామి శర్మ, కృష్ణయ్యశర్మ,సంతోష్‌కుమార్, సురేష్, నరహరి,సురేష్ ఉన్నారు.

## ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు

**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త:** వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామంలో బొడ్రాయిఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం బొడ్రాయి ,పోచమ్మ దేవాతల ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా అలకరించిన రథంలో బొడ్రాయి, పోచమ్మ దేవతలకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. బుధవారం గణపతిపూజ, పుణ్యాహవాచనం, ధీక్షాధరణ, రక్షాబంధన్, యాగశాల ప్రవేశం, దేవాతహవాహణం,నీరాజనం,అంకురార్పణం, అగ్నిప్రతిష్ట, మహాగణపతి హోమం, జలాధివాసం, ప్రద్యూష పూజ, మంత్రపుష్పధుల తీర్థప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చాలు రాములు,చైర్మన్ బుచ్చిరెడ్డి,కొండలుయాదవ్, బాలయ్య, సుధాకర్‌రెడ్డి, నర్సి రెడ్డి, ఈదన్న, సంజీవ్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,భీమ్లానాయక్, తదితరులు ఉన్నారు.



# పాద పూజతో పరవశించిన మనిగిల్ల

### ● అక్షర దీక్షలో తెలుసుకున్న జీవిత సత్యాలను విద్యార్థులు జీవితాంతం కొనసాగించాలి : వనపర్తి డీఈఓ రవీందర్

**పెద్దమందడి,మార్చి 14 ప్రభాతవార్త:** సాధారణంగా బోనాల పండుగ రోజు మహిళలందరు చక్కగా తయారై ఊరేగింపుగా ఆలయానికి ఎళ్లడం మనం చూస్తాం. కానీ మనిగిల్ల గ్రామంలో అక్షర దీక్ష కార్యక్రమానికి 120 మంది విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవాయిద్యాలతొ పాఠశాల ప్రాంగణానికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనిగిల్లలో అక్షర దీక్ష 41వ రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ హాజరయ్యారు. ప్రత్యక్ష దైవ స్వరూపాలైన తల్లిదండ్రులకు పాదపూజ చేయడం విద్యార్తుల అదృష్టం అని తెలిపారు. అక్షర దీక్షలో వచ్చిన మార్పులను జీవితాంతం కొనసాగించాలని, ఈదీక్షకు విరమణ ఉండకుండా, ఉన్నత శిఖరాలను చేరుకోని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. 10తరగతి విద్యార్తులు అందరు 10/10 జీపీఎస్ సాధించాలని విద్యార్థులతో ప్రతొజ్ఞ చేయించారు.విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లల బాగోగులకై వారి జీవితంలో స్థిరపడేదాక వెన్నంటి ఉండాలని సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శంకర్‌గౌడ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు చక్కగా తయారై వాళ్ల పిల్లల్ని వెంటపెట్టుకొని పాఠశాలకు చేరుకోవడం ఒక పండుగ వాతావరణం సృష్టిం చిందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను మంగళవాయిద్యాల నడుమ పాఠశాలకు ఆహ్వానించారు. ఈ కార్య క్రమానికి మాజరైన మోటివేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మనిసి తలుచుకుంటే ఏదైనా సాధించగలరని పలు ఉదాహరణలు ఇచ్చారు. అక్షర దీక్షలో తల్లిదండ్రులు తమ పిల్లలను హత్తుకొని ఆనంద బాష్పాలు రాలుస్తున్నప్పుడు తాను కూడా బావోద్వేదానికి లొనయ్యానని, ఇలాంటి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం తన అదృష్టం అని, ఒక తల్లిగా కూడా భావోద్వేగానికి లోనయ్యానని స్కూల్ కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయురాలు ఉమాదేవి అభిప్రాయపడ్డారు. ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ పాఠశాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని మండల విద్యాశాఖ అధికారి జయశంకర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాన్ని తమ పిల్లల కోసం రూపొందించినందుకు తాము అదృష్టవంతులమని, తమ పిల్లలు తప్పకుండా మంచి పౌరులుగా ఎదుగుతారని నమ్మకం ఇప్పుడు కలిగిందని, అక్షర దీక్ష కార్యక్రమానికి ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అక్షర దీక్ష వల్ల విద్యార్థులలో స్టేజ్ ఫియర్ పోయిందని, చదువలో బాగా రానిస్తారని, ఏదైనా సాధిస్తామనే పమ్మకం వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అక్షర దీక్ష కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించినందుకు, తమ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసినందుకు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించింది.అక్షర దీక్ష కార్యనరకమంలో ప్రతి రోజు పిడికెడు బియ్యాన్ని విద్యార్థులందరు సేకరించారు. వాటన్నింటినీ 150 కిలోల వరకు సేకరించి రూరల్ డెవలప్మెంట్ సొసైటీకి అందజేశారు. వీటితో అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సొసైటీ నిర్వాహకులు సుఖేందర్ రెడ్డి, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభునయలు శ్రీలక్ష్మి, జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లుగౌడ్, విష్ణువర్ధన్, నాగేశ్వరమ్మ, విజయ్ కుమార్, సురేఖ, చంద్రకళ, శ్రీరామ్, దివ్య, ఎస్ఎంసీ చైర్మెన్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు వారి తల్లింద్రులకు పాద పూజ చేస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రవిందర్



సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం

**లింగాల,మార్చి 14, ప్రభాతవార్త:** అంగన్‌వాడి టీచర్లు పిల్లలకు బోధనోపకరణాలను ఉపయోగించి పిల్లలను ఆకట్టుకునే విధంగా విద్య బోధన చేయాలని ప్రాజెక్టు అధికారి లక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ప్రాజెక్టు అధికారి లక్ష్మి మాట్లాడుతూ పిల్లల సామర్థ్యాలను పెంచి ప్రాథమిక విద్యకు సిద్ధం చేయాలని సూచించారు. అదేవిదంగా టీచర్లు ప్రతినెల పాఠ్యాంశాలను టైం టేబుల్ ప్రకారం బోధనోపకరణాలను సిద్ధం చేసుకుని ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు అంగన్‌వాడి కేంద్రాలలో ఉంచి చిన్నారులను పాఠశాలకు సంసిద్ధులను చేయాలని సూచించారు. అనంతరం టీచర్లు వారు తీసుకొచ్చిన బోధనోపకరణాలను ప్రదర్శించి మాదిరిపాఠ్యాంశాలను బోధించారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు గిరిజ, విజయలక్ష్మి,బిపాషా అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణా కార్యక్రమం

## పీయూలో ఎంబీఏ విద్యార్థుల ఫ్రెషర్స్ డే

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి14,ప్రభాతవార్త:** పాలమూరు విశ్వ విద్యాలయంలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు.ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ కిషోర్, డాక్టర్ బషీర్ అహ్మద్, అర్జున్‌కుమార్, జావిద్, ఎం అరుంధతిరెడ్డి పాలొన్నారు. ఈ సందర్భంగా అర్జున్‌కుమార్ మాట్లాడుతూ జూనియర్లకు ఫ్రెషర్స్ డేను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తరగతితోపాటు సహ పాఠ్య కారక్రమాలకు హాజరుకావాలని కోరారు. చదువుపై దృష్టి పెట్టాలని, అనుకున్న లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకుపేరుతేవాలన్నారు. యూనివర్సిటీలోని లైబ్రరీ,ఇండోర్ స్టేడియం, కంప్యూటర్ ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి.







నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**ఉట్కూర్,మార్చి14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ దగ్గర లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఎస్‌విఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. దాదాపు 400ల మందికి పైగా వైద్యం చేసి వారికి తగినటువంటి మందులను ఇవ్వడం జరిగింది. వ్యై శిబిరంలో డాక్టర్లు వికాస్‌రెడ్డి, కోరమనేని సాయికీర్తి దాదాపు 15 మంది వైద్య బృందం పాల్గొని ప్రజలకు తగినటువంటి వైద్య సేవలు అందించారు. మొదటగా ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అద్యక్షుడు వై. జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి దొబ్బలి హనుమంత్,కోశాధికారి జయప్రకాష్‌రెడ్డి, వసంత్, శంకర్, నరసింహరాజు గౌడ్,మాజీ సర్పంచ్‌భాస్కర్, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, ఆర్‌ఎంపిల వైద్య బృందం తదితరులు సహాయ సహకారాలు అందించారు.



## జిల్లాలో ప్రతి పోలింగ్ స్టేషన్‌లో లైవ్ క్యాస్ట్ వాలంటీర్‌గా ఎన్నికైన ఆపరేటర్‌లకు పశంసా పత్రం



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి,మార్చి 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఐపీ లైవ్ వెబ్ కాస్టింగ్ చేయాలని ఆదేశాలు మంజూరు చేయబడినవి. అందుకుగాను జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ ఆదేశాల మేరకు వెబ్ కాస్టింగ్ నోడల్ ఆఫీసర్ గా ఎన్నికైనా ఈడీఎం వనపర్తి జిల్లాలో ప్రతి పోలింగ్ స్టేషన్ లో లైవ్ వెబ్ క్యాస్ట్ వాలంటీర్ గా ఎన్నికైన ఆపరేటర్లకు, కోఆర్డినేటర్ కు, నోడల్ ఆఫీసర్ కు విజయవంతంగా వెబ్ కాస్టింగ్ పూర్తి చేసినందుకు జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ చేతుల మీదుగా మంగళవారం ఐడీఓసీ కలెక్టర్ చాంబర్‌లో సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేశారు.

## పటేల్‌ను పరామర్శించిన నాయకులు



పటేల్‌ను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మల్దకల్,మార్చి 14, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డికి ఇటీవల కుడికాలు ఫ్రాక్చర్ అయింది. దీంతో సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పటేల్‌ను పరామర్శించారు. నెలరోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు తెలిపారు. పరామర్శించిన వారిలో తాటికుంట చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శివకేశవరెడ్డి, బల్గేరియా నారాయణ్‌రెడ్డి, ఎండి గౌస్, మురళి తదితరులు ఉన్నారు.

## నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలోని రూ.10లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ఉప్పు అపర్ణ తిర్మల్‌రావు, ఉప సర్పంచ్ రాజునాయక్‌లు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి,పర్వతాలు,పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కల్వకుర్తి వాసవీక్లబ్ కేసీజీఎఫ్, వనితాక్లబ్ ప్రమాణ స్వీకారం

**కల్వకుర్తి, మార్చి14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవీక్లబ్ భవనంలో 2023 సంవత్సరానికి గాను నూతన వాసవీ, వనితా క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ విద్యా సంకల్ప కేసీజీఎఫ్ జూలూరి రమేష్‌బాబు, జిల్లా గవర్నర్ మెడిశెట్టి రామకృష్ణ, ఇంటర్నేషనల్ డైరెక్టర్ కల్వ హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ వాసవీక్లబ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి పల్లెకు వాసవీక్లబ్ సేవలు అందించాలన్నారు. పర్మినెంట్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని, విద్యాకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. 2023 సంవత్సరానికి గాను కల్వకుర్తి వాసవి వనితాక్లబ్ అధ్యక్షులుగా చిదిరే శ్రీ లక్ష్మి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కల్వ లక్ష్మి ఆంజనేయులు, కోశాధికారిగా దుగ్గి ధనలక్ష్మి, అశోక్ గార్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యవర్గంచే క్యాబినెట్ సెక్రటరి గుడిపల్లి ప్రవీణ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ ఆకుతోట మధుమోహన్, కల్వ మనోహర్, నీల లింగం, శివ్వ జగదీశ్వర్, కలిమిచెర్ల గోపాల్, గుగ్గిల్ల శంకర్, దాచేపల్లి మనోహర్, క్యాబినెట్ జాయింట్ టెజ్రరి కలిమిచెర్ల స్వాతి,రీజియన్ చైర్మన్ ఇరువెంటి రమేష్, రీజన్ సెక్రటరి జూలూరిసత్యనారాయణ, జోన్ చైర్మన్ పోల విజయ్ కుమార్, అవోపాఅధ్యక్షులు వీరబొమ్ము, విజయ్‌భాస్కర్, పాపిశెట్టి స్వరూప శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.




మాట్లాడుతున్న జూలూరి రమేష్‌బాబు